ఏ.ఆర్.రెడ్డి మెమోరియల్ కథలపోటీలో తృతీయ బహుమతి పొందిన కథ

# రెండు నాల్కలు

- కె. విశాల

ఆదివారం పట్టాభి ఆఫీసుకొచ్చి కొన్ని కాన్ఫిడెన్షియల్ ఫైళ్ళు ముందుంచుకొని టైపు చేస్తున్నాడు. ఒక ఆర్డర్ చూసి అతని భృకుటి ముడిపడింది.

విష్ణుమూర్తికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్! అతను కర్నూలు నుండి ఆదోనికి ట్రాన్స్‌ఫర్ అవుతున్నట్లు ఉత్తర్వు!

సంతకం పెట్టింది ఎవరని చూశాడు - సదాశివం.



చాలా ఆశ్చర్యపోయాడు సదాశివం సంతకం చూసి. కను అంతగా ఆశ్చర్యపోవడానికి కారణం విష్ణుమూర్తి ాశివంకు క్లోజ్. ఇద్దరూ గురు శిష్యుల్లా ఉంటారు.

మర్నాడు మూర్తిని చూసిన తర్వాత... ఆ విషయం ుదామని నాలుక ఆరాటపడింది. వివేకం తొక్కివేసింది.

ఓ మూడు రోజుల తర్వాత మూర్తి పట్టాభి దగ్గరకు ంగెత్తుకుంటూ వచ్చాడు, ఆయాస పడుతూ-

"హలో మూర్తీ! ఏంటా కంగారు? ఏం జరిగింది?" ిగాడు పట్టాభి.

"పట్టాభీ! నాకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది ఆదోనికి" చెప్పాడు

"ఈజిట్!" కుర్చీలోంచి ఎగిరిపడ్డాడు పట్టాభి.

"ఆ! నీకు తెలీదా... అసలు ఆ ఆర్డర్లు ఎవరు టైపు ారు. నాకోమాట ముందు చెప్పి ఉండచ్చు గదా? ్వ చేశావా?" లబలబ లాడుతూ అడిగాడు మూర్తి.

"ఛీ! ఛీ! నాకేం తెల్సు ఎవరు చేశారు!" వాపోయాడు.

"పట్టాభీ! ఈ దురుద్దేశం ఎవరికి పుట్టి ఉంటుంది?' ాలోచనగా అన్నాడు.

" ఏమో మరీ! సంతకం ఎవరిదుంది?" పట్టాభి ్నించాడు.

"అరే! మా గురువు గారిదే ఉంది!" మూర్తి నాలు ుచుకున్నాడు.

"ఆయన నాకు చెప్పకుండా ఇవ్వడే! అస్సలు ప్రతీదీ ్నసంప్రదించి కాని నిర్ణయం తీసుకోడు. ఇది ఆయనకు ్న బుద్ధికాదు. సదాశివంకు బహుశ మల్లికార్జున్ ర్ ఇచ్చి ఉంటాడు సదాశివం నాకు మంచి ాడు."

అతని అజ్ఞానానికి నవ్వు వచ్చింది పట్టాభికి.

ఆఫీసు నోట్‌లో కూడ సదాశివం సంతకం ఉండటం నించాడు.

"నిజమే! సదాశివం అలాంటి పనిచెయ్యడు. అయినా ారి కల్సి అడగి రాకూడదూ!" సలహా ఇచ్చాడు.

మర్నాడు క్యాంపునుండి తిరిగి వచ్చిన సదాశివంను ాడు విష్ణుమూర్తి. అతను పలకరింపుగా నవ్వి ్వనించాడు.

"గురుగారూ! నాకు ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు మీరు".

"వ్వాట్! నీకు మతిపోయిందా?" విస్తుపోయాడు సదాశివం.

"లేదు సార్... నాకు ఆదోని వేశారు!" చెప్పాడు.

"ఎవడయ్యవాడు బుద్ధిలేనివాడు చెప్పింది. నిన్ను ఆదోని వెయ్యడం ఏమిటి? నీలాంటి బెస్టు వర్కరు మన ఆఫీసులోనే లేడు. నిన్నెవరు లేపుతారు?"బోల్డు ఆశ్చర్యపోయాడు.

"అదేంటి సార్ తమరే ఆర్డర్లు పాసు చేసింది" గుర్తు చేశాడు.

"వ్వాట్ వ్వాట్ నాన్సెన్స్ యు ఆర్ టాకింగ్. నేను పాసు చెయ్యడమేంటి? నీకెవరో గిట్టని వాళ్ళు చెప్పారు".

"లేదు సార్, నేను కూడా చూశాను మీ సంతకం!"

"అరే! నేను చేయలేదని చెబితే నీక్కాదు. నీలాంటి శిష్యుడ్ని ఎవరైనా దూరం చేసుకుంటారా?" కోప్పడ్డాడు.

"సార్! ఈ ఆర్డర్లు చూడండి- క్రింద మీ సంతకం... నసిగాడు విష్ణుమూర్తి.

"అరే! ఏంటయ్యా ఇది నా సంతకం లాగుంది. ఎలా వచ్చింది. నాకు గుర్తు లేదే. రోటిన్ కాగితాల్లో పెట్టి ఎవడైనా చేయించాడా? అన్నట్లు నువ్వేమన్నా ట్రాన్స్‌ఫర్‌కు అప్లై చేశావా? కర్నూలు వద్దని రాసిచ్చావా?" అడిగాడు సందిగ్ధంగా..

"లేదుసార్.... నాకు కర్నూలు కావాలి సార్. ఆదోని కాన్సిల్ చేయించండి సార్. నేను చచ్చిపోతాను లేకపోతే!' దీనంగా అన్నాడు.

"ఎవడయ్యా! బుద్ధిలేని వాడు వేసింది. ఆ మల్లికార్జున గాడితో నీకేమన్నా గొడవలున్నాయా?" అడిగాడు-

"లేదుసార్.. నా పనేదో నేను చేసుకుంటాను. అయన్ని ఎప్పుడూ. కలవను కూడా లేదు సార్!" చెప్పాడు వినయంగా.

"అదేనయ్యా! మీతో వచ్చిన చిక్కు అప్పుడప్పుడు పై బాస్‌తో మాట్లాడుతూ ఉండాలి. నీ పైన గిట్టని వాళ్ళు చాడీలు చెప్పే ఉంటారు. అయాం సారీ!" చాలా బాధ పడ్డాడు.

"సార్! ఇప్పుడేం చెయ్యడం సార్!"

"ఏం లేదు. మల్లికార్జున రావుకు అప్పీలు చెయ్యి. నాకు ఆదోనికి ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు. నాకిలా ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. నన్ను కర్నూలులోనే ఉంచవలసింది అని రెప్రజంటేషన్ ఇవ్వు!" ధైర్యం చెప్పాడు సదాశివం.

"సార్ కాని ఆయన మన్నిస్తాడా సార్! నా మాట వింటాడా?" సందేహంతో అడిగాడు.

"అరే! వాటీజ్ దిస్! నీ కాగితం మీద నేను స్ట్రాంగ్‌గా రికమెండ్ చేస్తాను. చచ్చినట్లు కాన్సిల్ చేస్తాడు పోయి కాగితం పట్రా!" పురమాయించాడు.

# పరిచయం



పేరు : కోపల్లి (తెన్నేటి) విశాల

నివాసం : తెన్నేరులో పుట్టి విజయవాడలో పెరిగాను.

చదువు : ఎమ్మే., ఎమ్మెడ్.

ఉద్యోగం : శ్రీ సత్యసాయి విద్యానిలయంలో టీచర్‌ని.

శ్రీవారి ఉద్యోగ రీత్యా ప్రస్తుత నివాసం కర్నూలులో.

శ్రీవారు కూడా రచయితే.

శ్రీవారి సహకారంతో రచనా వ్యాసంగం కొనసాగించడం ఆశయం.రాసే కథకు సాంఘిక ప్రయోజనం ఉండాలని ఆశిస్తాను.

కథలకు పెద్ద పీటవేసి కొత్త, పాత, తరతమ్య భేదాలను పాటించకుండా మంచి రచనలను ప్రోత్సాహిస్తోన్న అమృత్‌కిరణ్ సంపాదక వర్గానికి ముఖ్యంగా అమృతలత గారికి నా అభినందనలు.

**- కె. విశాల**

వైఫాఫ్: విజయప్రసాదు (ఎ.ఎ.ఓ),
జీవితభీమా సంస్థ, పి.బి.నం-11,
కర్నూలు - 518 001

వంగి వంగి దండాలు పెట్టి అమితానందంతో మూర్తి పట్టాభి దగ్గరికి వచ్చి జరిగింది చెప్పాడు.

"పట్టాభీ! నే చెప్పాగా మా గురూగారు గురూగారే! నా మాట కాదనరు. అది సరే నాకో రిప్రజెంటేషన్ టైపు చేసివ్వు".

"అరే! దేనికీ......!" పట్టాభి అడిగాడు.

"మరి కాగితం ఇవ్వండి వాళ్ళు ఎలా రికమెండ్ చేస్తారు. కంపల్సరీగా అప్పీల్ చెయ్యాలి గదా!"

"ఐ డౌట్ నాకైతే పని కాదని అనిపిస్తోంది."

"ఛీ! నీ డౌట్లో నువ్వూ... ముందు టైపు చెయ్యి" కాసేపటికి రిప్రజెంటేషన్ తీసుకొని లోపలికెళ్ళాడు మూర్తి సదాశివం దగ్గరకు.

అతని వెనకాల పగలబడి నవ్వుకున్నాడు పట్టాభి!

"ఏదీ కాగితం ఇలా ఇవ్వు వెధవది! యమ స్ట్రాంగ్‌గా రికమెండ్ చేసి పారేస్తా!" అంటూ అతను తెచ్చిన దరఖాస్తు అందుకొని బరబరా నాలుగు వాక్యాలు గీకేశాడు.

మూర్తి సర్వీసు దృష్ట్యా అతని- కర్నూలులోనే ఉంచవలసిందిగా బదిలీని నిలుపు చేయవలసిందిగా గట్టి సిఫార్స్ చేస్తూ రాశాడు సదాశివం.

"ఇదిగో ఇది పట్టుకెళ్ళి, ఆ మల్లికార్జున్ని కలు, కల్సి నా పేరు చెప్పు... నేను చెప్పానని చెప్పు. డెఫినెట్‌గా ఆయన కాన్సిల్ చేస్తాడు!" వెన్ను తట్టి పంపించాడు.

విష్ణుమూర్తి విజయ గర్వంతో ఆ కాగితాన్ని పట్టాభికి చూపించి... మల్లికార్జున దగ్గరికి బయలు దేరాడు.

సదాశివం ఫోన్ అందుకొని మల్లికార్జునకు డయల్ చేశాడు.

"హలో సార్! నేను సదాశివంను మాట్లాడతున్నా!"

"హలో సార్! చెప్పండి బాగున్నారా? ఏంటీ సంగతి!'

"సార్! మీ దగ్గరికి విష్ణుమూర్తిని పంపిస్తున్నా సార్ వాడికి ఆదోని ట్రాన్స్‌ఫర్ అయింది. అది కాన్సిల్ చెయ్యమని నా గొంతు మీద కూర్చున్నాడు."

"అరే! మరి కాన్సిల్ చేయ్యకపోయ్యావా?"

"వాడా! వాడొట్టి యూజ్‌లెస్ ఫెలో సార్...."

"మరి చెయ్యను అని చెప్పకపోయ్యావా?"

"వాడు ఏడ్పు మొహంగాడు సార్. అందుకని కాగితం మీద గట్టిగా రికమెండ్ చేసి పంపిస్తున్నా సార్!"

"అంటే... కాన్సిల్ చేయమంటావా?

"నో నో సార్! చెయ్యడానికి లేదని చెప్పండి. వాడి అప్పీలు రిజెక్టు చేసేయండి. వాడి ప్లేస్‌లో మనవాడిని వేసుకుందాం."

"సరే! అలాగే లేవయ్యా!"

"థాంక్యూ సార్!" ఫోన్ పెట్టేసి చెమట తుడుచు కున్నాడు.

ఎదురుగా పట్టాభి!

"ఏం పట్టాభీ! ఎంత సేపయింది?" కంగారుగా అన్నాడు-

"అంతా విన్నాసార్! పాపం ఎందుకు సార్ అతనికి ఈ తిప్పలు? డైరెక్టుగా చెప్పేయచ్చు కదా!"

"నో నో! నేనెందుకు చెడ్డ కావాలి. రేప్పొద్దున వాడితోనే పని ఎలా చేయించుకోగలను?"చెప్పాడు.

"కాని పాపం మూర్తికి ఇప్పటికే మీ పైన చాలా గురి ఉంది సార్! మీరు సహాయం చేస్తున్నారని అనుకుంటున్నాడు. కానీ ట్రాన్స్‌ఫర్ చేసింది మీరేనని అతనికి తెలియలేదు."

"కొంపదీసి నువ్వుగాని చెప్పవు గదా!"

"నా కెందుకు సార్ మధ్యలో!"

ఒకరోజు తర్వాత మొహం వేలాడేసుకొని వచ్చాడు విష్ణుమూర్తి సదాశివం దగ్గరకు.

"ఏ... మూర్తీ! కంగ్రాట్స్ - కాన్సిల్ అయిందా?" అడిగాడు.

"లేదు సార్! అతను నానా తిట్లు తిట్టిపంపించాడు'

"అరెరే! యూజ్‌లెస్ ఫెలో అలా అన్నాడా? వాడికి అసలు మానవత్వం లేదయ్యా! ఎవడన్నా పచ్చగా ఉంటే అస్సలు చూడలేడు. దేవుడు వాడికి తగిన శాస్తి చేస్తాడులే!' సానుభూతి ప్రకటించాడు.

"లోకంలో అందరూ మీ అంత మంచి వాళ్ళుండరు కదాసార్! మీరంటే మా సమస్యలు అర్థం చేసుకొని సానుభూతి చూపిస్తారు. కాని ఆయనలా కాదుగా-" కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

"ఒకే! ఒకే! నీ అభిమానానికి నా కృతజ్ఞతలు! నీకేం భయం లేదు. నువ్వు రిలీవైపో మళ్ళీ నిన్ను నేను వెనక్కి తెచ్చుకుంటాను" చెప్పాడు సదాశివం.

"నిజంగానా సార్! మీరు దేవుడు!" చేతులు పట్టుకున్నాడు.

"అరే నువ్వు వెనక్కి వచ్చేదాకా నిద్రపోనయ్యా" అభయం ఇచ్చాడు.

ఆ తర్వాత వారం రోజులకే విష్ణుమూర్తి రిలీవు అయ్యాడు.

ఆ సందర్భంలో స్టాఫ్, సదాశివం అధ్యక్షుడుగా బ్రహ్మాండమైన వీడ్కోలు ఇచ్చారు.

సదాశివం గొప్పగా చెప్పాడు.

"విష్ణుమూర్తి ట్రాన్స్‌ఫర్ అయ్యాడన్న వార్త నాకు షాక్‌లా తగిలింది. నా కుడిభుజం విరిగిపోయినట్లు బాధ పడ్తున్నాను.

అతను ఆర్డర్లు చూపినా నమ్మలేకపోయాను. ఎవరు ఈ పాపం మూట కట్టుకున్నారో వాళ్ళకి పుట్టగతులు లేకుండా పోతాయి.

మూర్తి సిన్సియర్ వర్కర్! ఆఫీసులో యక్సెలెంట్‌గా పని చేస్తాడని నేను బల్ల గుద్ది చెబుతున్నాను.

అతను మన ఆఫీసుకు ఒక అస్సెట్టు! అతనిలోటు ఎవరూ తీర్చలేరు. అతని ట్రాన్స్‌ఫర్ అపుదామని నేను శాయశక్తులా ప్రయత్నించాను.

మన బాస్ కూడా 'నీకెందుకు అంత ఇంటరెస్టు' అని తిట్టాడు. అయినా ప్రయత్నించా.... అతని దురదృష్టమో ఏమో ఫలితం శూన్యం అయింది.

భగవంతుడు అతనికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఇవ్వాలని కోరుతున్నాను. తొందరలోనే అతను కర్నూలుకు బదిలీ అయివస్తాడని ఆశిస్తున్నాను" అని సదాశివం వాయించేశాడు.

చప్పట్లు మారు మ్రోగిపోయాయి.

చాలామంది మూర్తినీ, అతని సిన్సియారిటీనీ, సింప్లిసిటీనీ పొగిడారు.

చివరగా పట్టాభి మాట్లాడాడు.

"మూర్తి ట్రాన్స్‌ఫర్ అయ్యాడంటే నాకు నిద్ర రాలేదు. కనీసం టైపు చేసిన వాడన్నా ముందుగా అతనికి చెప్పి ఉంటే, కాన్సిల్‌కు ట్రై చేసుకునేవాడు. పాపం! అతనికి ఆ అవకాశం లేకుండా కాన్ఫిడెన్షియల్‌గా పెట్టారు. మూర్తి లాంటి మంచి వ్యక్తికి అన్యాయం చేసిన వాళ్ళు నాశనమై పోతారు"అంటూ కొనసాగింది.

చివరలో బహుమతి ప్రదానం చేశారు.

వారి అభిమానానికి మూర్తి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

"ఇంతమంది సోదరులు నా అభివృద్ధిని కోరుతున్నారంటే నాకెంతో ఆనందంగా ఉంది.

మా గురువుగారు సదాశివం గారు నాకెంతో సహాయం చేశారు. ఔటాఫ్ దివేపోయి కూడా నా కోసం ఎంతో ప్రయత్నించారు. అయినా నా దురదృష్టం కొద్దీ నాకు ఆదోని తప్పలేదు.

పట్టాభిలాంటి మంచి మిత్రులున్నంత కాలం నాకేం భయంలేదు. మీ ఆశీస్సులున్నంత కాలం నేను సంతోషంగా ఉంటాను. మీ అందరికీ నా కృతజ్ఞతలు!" అంటూ కళ్ళల్లో నీళ్ళు పెట్టుకున్నాడు.

షేక్‌హ్యాండ్ ఇచ్చి అందరూ బయటకు వచ్చారు.

పట్టాభికి మాటలు వినిపిస్తే చెవిరిక్కించాడు.

"పోవడం మంచిదైంది. లాంగ్ స్టాండింగ్... మరీ పెట్రేగిపోతున్నాడు వాడు!"

"ఆ! ఎంత సంపాదించాడో ట్రాన్స్‌ఫరిచ్చి మంచి పని చేశాడు".

"ఆ! ఇప్పటికి ఈ ఆఫీసుకు పట్టిన శని వదిలింది!'

"దరిద్రుడు మళ్ళీ తగలెడతాడట! రాకుండా ఉంటే పీడా విరగడవుతుంది."

మాట్లాడుకుంటోన్న నలుగురూ పట్టాభిని చూసి ఆపేశారు.

"దేవుడు పాములకే కాదు, మనుషులకు కూడా ఈ మధ్య రెండు నాలుకలిస్తున్నాడు! అందుకే బాగా వాడుకొంటున్నారు!" విరక్తిగా అన్నాడు పట్టాభి.


కె. విశాల
వైఫాఫ్: విజయప్రసాద్, (ఎ.ఎ.ఓ),
జీవిత భీమా సంస్థ,
పి.బి. నెం. 11, కర్నూలు - 518 001.


## మీకు తెలుసా?

చరిత్రలో కనీ విని ఎరుగని ఫోర్జరీ కేసు ఒకటి 1989లో 'అర్జెంటీనా'లో వెలుగులోకి వచ్చింది. కరెన్సీ నోట్లు అచ్చువేసే టంకశాలలోనే ప్రభుత్వ సిబ్బందే రెండేసి నంబర్లతో కరెన్సీ నోట్లను ముద్రిస్తూ వచ్చారు. రెండేసి నంబర్లు గల కరెన్సీ నోట్లు చలామణిలో ఉండడంతో రెండు నోట్లనూ ప్రభుత్వం అసలు డబ్బుగానే కొంతకాలం అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.


- ముద్దా రమణామూర్తి, జర్నలిస్టు.
ఎస్. సడ్లపల్లి పోస్టు.
హిందూపురం, అనంతపురం జిల్లా.




## రోజా ఇష్ట దైవం

రోజా ప్రతిరోజు శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజిస్తుంది. తాను తిరుమల వెళ్ళినప్పుడల్లా తన్మయురాలై పోతానంటోంది రోజా. గర్భగుడిలో ప్రవేశించిన వాళ్ళకి శ్రీ బాలాజీ సౌందర్యాన్ని తిలకించడానికి వేయి కళ్ళున్నా చాలవంటుంది రోజా. ప్రతిరోజు తులసి తీర్థం సేవించాకే సినీ కార్యక్రమాలని ప్రారంభిస్తుంది రోజా.

- హారిక.